₹ 30

ఏప్రిల్ - 2020

# దక్కన్ ల్యాండ్

సామాజిక రాజకీయ మాసపత్రిక

DECCAN LAND, HYDERABAD

92







- అంబేద్కర్‌ని ఆవాహన చేసుకున్న హైదరాబాద్
- ఉద్యమస్ఫూర్తితో కరోనాపై యుద్ధం: కేసీఆర్
- పర్యావరణం - తాత్విక దృక్పథాలు
- కరోనాపై మైఖేల్ బెర్క్ ప్రత్యేక ఇంటర్వ్యూ

ISSN 2581-3188




# దక్కన్ ల్యాండ్

సామాజిక, రాజకీయ మాసపత్రిక

సంపుటి: 8 సంచిక: 8 పేజీలు: 68

ఏప్రిల్- 2020

సంపాదకులు
**మణికొండ వేదకుమార్**
9848044713
editordeccan@gmail.com

సహాయ సంపాదకులు
**కట్టా ప్రభాకర్**
**జాగాష్ విలి**

సర్క్యులేషన్
**హెచ్. మోహన్‌లాల్**

వాణిజ్య ప్రకటనలు
**సయ్యద్ ఖైజర్ భాష**
9030626288

ఫోటోగ్రాఫర్
**టి.స్వామి**
8374995555

కవర్‌పేజీ
**అవనిరావు గంద్ర**

చిత్రాలు
**కూరెళ్ల శ్రీనివాస్**

layout & composing @
CHARITHA IMPRESSIONS

printed @ DECCAN PRESS
ఆజామాబాద్, హైదరాబాద్-500 020.

కార్యాలయ చిరునామా

DECCAN LAND
"CHANDRAM" 3-6-712/2, St.No. 12,
Himayatnagar, Hyderabad - 500 029
TELANGANA
Mobile: 9030626288 Fax: 040-27635644
E-mail: desk.deccan@gmail.com
website : www.deccanland.com

**కృతజ్ఞతలు**
దక్కన్ ల్యాండ్ మాసపత్రిక సాహిత్యం విభాగంలో సలహాలు, సూచనలు అందించిన డా॥ ఎస్. రఘుకు మా కృతజ్ఞతలు.


# లోపలి పేజీల్లో...





సుమిత్రాదేవి ............ డా॥ ముక్తేవి భారతి ............ 6
కరోనాను కట్టడి చేద్దాం (ఎడిటోరియల్) ............ ఎం. వేదకుమార్ ............ 7
అంబేద్కర్‌ని ఆవాహన చేసుకున్న హైదరాబాద్ ............ సంగిశెట్టి శ్రీనివాస్ ............ 9
రాజును బంధించిన చెరసాల 'సీతారాంబాగ్ దేవాలయం' ............ పరవస్తు లోకేశ్వర్ ............ 13
పర్యావరణం - శాస్త్రం - నైతికత - తాత్విక దృక్పథాలు ............ డా॥ ఆర్. సీతారామారావు ............ 15
దేశపతి శ్రీనివాస్ పదాల జోరు ............ అంబటి వేకువ ............ 21
భూతాపంపై ప్రజల్లో చైతన్యం పెంచాలి ............ ఆదర్శ్ ............ 25
జలవనరుల సంరక్షణే ఇక కీలకం ............ కట్టా ప్రభాకర్ ............ 26
వ్యక్తి, మానవ సమాజం... నడుమ కరోనా ............ డా॥ నాగసూరి. వి. కె. శైలజ ............ 27
సత్ఫలితాలు ఇచ్చిన సీఎం కేసీఆర్ నిర్ణయాలు ............ కట్టా ప్రభాకర్ ............ 31
వందేళ్లకు ముందే క్వారంటైన్ ఆసుపత్రి ............ శ్రీహరి ............ 32
ఉద్యమ స్ఫూర్తితో కరోనాపై యుద్ధం ............ నమస్తే తెలంగాణ సౌజన్యంతో ............ 33
1897 చట్ట ప్రకారం లాక్ డౌన్ ............ నమస్తే తెలంగాణ సౌజన్యంతో ............ 35
రాబోయే సంఘటనలకు సన్నద్ధం ............ మైఖేల్ బెర్క్ (ఇంటర్వ్యూ) ............ 37
'మేడ్ ఇన్ ఇండియా' హస్తకళానైపుణ్యం ............ జయా జైట్లీ ............ 43
కరోనాపై అవగాహన కల్పిస్తున్న ఆర్టిస్ట్ అవనిరావు ............ అనిల్ ............ 45
వాస్తవ దృశ్యాల్ని తెల్పిన డా॥ కనవ నరేందర్ పుస్తకాలు ............ స్వజన్ ............ 47
విద్యార్థుల సృజనాత్మకతను వెలికితీయాలి ............ జాగాష్ విలి ............ 49
దేశంలో గొప్ప విద్యా విధానం రావాలి ............ రామకృష్ణ కాంపాటి ............ 53
వెంట వచ్చునది ఏది? ............ శ్రీ సాయిపల్లవి ............ 55
వెలిగే చీకటి (కథ) ............ మోహి శ్రీనివాస్ ............ 59
ఈ పుస్తకం రాయడానికి ప్రేరణ ఏమిటి? ............ సచిన్ ............ 62
అంబర్‌పేట - ఆకాశానికి పూచిన మందారం ............ ఆడెపు లక్ష్మీపతి ............ 63
పుస్తక పరిచయం ............ దక్కన్ న్యూస్ ............ 65
స్వీకారం ............ దక్కన్ న్యూస్ ............ 66


'దక్కన్ ల్యాండ్'లో అచ్చవుతున్న రచనలలో వ్యక్తమవుతున్న అభిప్రాయాలన్నింటితో సంపాదకులకు ఏకీభావం ఉండాల్సిన అవసరం లేదు. 'దక్కన్ ల్యాండ్'ను ప్రజాస్వామిక అభిప్రాయ వేదికగా, ప్రజాపక్ష రాజకీయార్థిక, సామాజిక సాహిత్య విశ్లేషణావేదికగా తీర్చిదిద్దాలన్నదే మా సంకల్పం. అందుకు అనుగుణంగానే అన్ని రకాల అభిప్రాయాలకు, భిన్నాభిప్రాయాలకూ స్థానం కల్పించాలన్నది మా ఉద్దేశం. వివిధ రంగాల్లో నిపుణుల రచనలను అందించడం ద్వారా ఆయా అంశాలపై, సమస్యలపై, పరిష్కార మార్గాలపై పాఠకుల్లో అవగాహన పెంపొందించడమే 'దక్కన్ ల్యాండ్' లక్ష్యం.


# పర్యావరణం - శాస్త్రం - నైతికత - తాత్త్విక దృక్పథాలు

(గత సంచిక తరువాయి)

**జీవ కేంద్రక నైతికత - అంతర్నిహిత విలువలు**

భూమిపై గల జీవ వైవిధ్యం అత్యంత సంక్లిష్టమైంది. దీనిని అర్థం చేసుకోవటం మానవాళికి అవసరం అని ఆవరణ శాస్త్రం చెపుతుంది. జీవశాస్త్రం రెండు వేల ఏళ్ల సంవత్సరాల క్రిందటే జంతు, వృక్ష జాతులను వర్గీకరించడం మొదలు పెట్టింది. శాస్త్రీయంగా ఈ పనిని అరిస్టాటిల్ కూడా నిర్వర్తించాడు. శాస్త్రీయంగా ప్రస్తుతం 1.4 మిలియన్ల జాతులను వర్గీకరించారు. అసలు ఉనికిలో ఉన్న జాతుల కంటే, వర్గీకరించినవి అతి స్వల్పశాతం మాత్రమే.

ప్రతి జాతి కొద్ది సంఖ్య మొదలుకొని బిలియన్ల కొద్దీ సభ్యులను కలిగి ఉంటుంది. ప్రతి జాతి పర్యావరణంలో తన ఆవాస స్థానంలో ఉంటూ తన పరిసర జీవులతో చర్య జరుపుతూ ఉంటుంది. జీవిక కోసం. ప్రతి జీవి తనుండే పరిసరం నుండి పోషకాహారం స్వీకరించుతుంది. తన సంతతిని వృద్ధి పరచుకుంటుంది. ఇందుకు అవసరమైన సామర్థ్యం మిలియన్ల కొద్దీ సంవత్సరాల మారుతున్న పర్యావరణం, పరివర్తనలు, సహజ ఎంపిక అనే పరిణామాలపై ఆధారపడి మార్పులు పొందుతూ వచ్చింది. అయితే ఈ సామర్థ్యం ప్రతి జాతి యొక్క జన్యు సంగీతం (జెనెటిక్ కోడ్)లో నిక్షిప్తమై ఉంటుంది. ప్రతి జీవి ఒక బిలియన్ మొదలుకొని పది బిలియన్ల పరిమాణం గల సమాచార శకలాలను తన జన్యు సంకేతంలో కలిగి ఉంటుంది.



ఇంత వైవిధ్యం ఉన్నప్పటికీ వాటికి ముప్పుకలుగుతున్నది. దీనిపై శాస్త్రవేత్తలు ఆందోళన చెందుతూనే కలుగుతున్న ముప్పును అంచనా కడుతున్నారు. Some Scientists, Including E.O. Wilson, estimate that over one hundred species per day, almost 50,000 species each year become extincts.

ఈ విధమైన అంతరింపులు అనేవి ఒక జీవ వాస్తవం అని శిలాజ రికార్డులు తెలుపుతున్నాయి. ఈ శిలాజ ఆధారాలు తెలుపుతూ ఉన్న మరొక వాస్తవం కూడా ఉంది. అదేమంటే ఇటువంటి అంతరింపులు మానవ కారణాలు, ప్రమేయాలు లేకుండానే సహజంగా జరుగుతున్నాయి, వీటిని నేపథ్య అంతరింపు వృద్ధిరేటుగా (background exinction rate) శాస్త్రవేత్తలు పేర్కొంటున్నారు. ఇట్లాంటి అంతరింపులు ప్రస్తుతం సంభవిస్తున్న వాటికంటే అతి తక్కువగా ఉన్నాయి. నేపథ్య అంతరింపులు వృద్ధి రేటుకంటే వందరెట్లు అధికంగా ఈనాడు క్షీరదాలు అంతరిస్తున్నాయి. అసలు భూమి ఏక మొత్తంగా అంతరింపుకు అనే సంఘటనకు గురయ్యే అవకాశం పెరిగిందనేది వాస్తవం. వీటి నుండి భూమి తిరిగి కోలుకొని యధాతథ స్థితికి రావడానికి పదిమిలియన్ల సంవత్సరాలు పట్టవచ్చుని కొన్ని అంచనాలు స్పష్టం చేస్తున్నాయి.

ఇక్కడే అసలు ప్రశ్న తలెత్తుతుంది. జీవితానికి జీవికి ఉన్న విలువ ఏమిటనేది ప్రశ్న. అయితే కొన్ని మంచి ప్రయోజనాత్మక వాదాలు జీవ వైవిధ్యం కాపాడబడాలనే వాదనను బలపరుస్తాయి. మరికొన్ని ఇంకొంత మౌలికమైన విషయాలను తీవ్రంగా చర్చకు పెట్టవచ్చు. ఈ విధంగా ఇటువంటి సమస్యలు, సందర్భాలు ఎదురైనప్పుడు వీటి వల్ల మానవులకు ఇతర జీవరూపాలతో ఉన్న నైతిక సంబంధం ఏమిటనేది ప్రధానంగా మారుతుంది.

ఈ నైతిక సంబంధం విషయంగా జరిగిన చర్చ జీవకేంద్రత లేదా ప్రాణి కేంద్రక నైతికతగా రూపు దిద్దుకుని పర్యావరణ తత్వంలో ముఖ్య భాగమై నిలుస్తుంది. ఇప్పటి వరకు జరిగిందేమిటి? మానవులకు ఇతర జీవరూపాలతో సంబంధం, నైతిక బాధ్యతల విషయంగా సంప్రదాయ నైతికతలను విస్తరించడం మీద దృష్టి పెట్టాయి. అసలు జీవకేంద్రక నైతికత గురించి మాట్లాడటం హేతుబద్ధమేనా అనే విషయమూ చర్చింబడింది. Much of the recent Philosophical work on the environment breaks with standard ethical theory and strikes to re think the human nature relationship. దీనిని బట్టి చూస్తే ప్రాణికి నైతిక సిద్ధాంతంతో పర్యావరణ తాత్త్విక రచన ఇటీవల తెగదెంపులు చేసుకొని మనిషి - ప్రకృతిపై పునరాలోచనకు దిగాయని తెలుస్తున్నది. ఇటీవల తాత్త్విక రచనల్లో ఆ ధోరణి ప్రతిఫలించింది. ఈ తరహా ఆలోచనా ధార పర్యావరణ నైతికతగా కంటే పర్యావరణ తాత్త్వికతగానే వ్యవహరించ బడుతున్నది. సహజ ప్రకృతి ప్రపంచంలో మానవుల స్థానం నిర్ధారించబడాలంటే తాత్త్వికుల కేవలం నైతిక ప్రశ్నలకంటే మిగిలిన ఎన్నిటినో సంబోధించ వలసి వస్తుంది. అది భౌతిక శాస్త్రాంగాలు, జ్ఞాన సిద్ధాంతాలు, సౌందర్య శాస్త్రం, రాజనీతి తత్వం మొదలైనవి నైతికతను గురించి పునరాలోచన చేస్తున్నప్పుడు ప్రధానమవుతాయి.

ఇంతకుముందే రూపొందించబడిన నైతిక సిద్ధాంతాలను పర్యావరణ సమస్యల పరిష్కారం విషయంగా అన్వయించే ఏ తాత్త్విక విధానాన్నైనా ప్రక్కకు నెట్టి, పర్యావరణ దృక్పథంతో సమగ్రమైన పర్యావరణ తాత్త్వికతను వృద్ధి పొందించే విధానం రూపొందాలి.

ఇక్కడ ఎదురయ్యే ఎన్నో ప్రశ్నలకు ఒకే సమాధానం